Namasthe Telangana Dt 31/12/18.

# మెట్రో మెరుపులు

- 2018లోనే ముఖ్య ఆవిష్కరణలు
- 70 అవార్డులు సొంతం

హైదరాబాద్ మెట్రోరైలు అనేక ప్రత్యేకతలతో అంత ర్జాతీయ స్థాయిలో ఖ్యాతి గడిస్తున్నది. 70 ప్రఖ్యాత అవార్డులను సొంతం చేసుకొని అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నది. 2018లో ఎన్నో మైలురాళ్ల అధిగ మించి అనుకున్న లక్ష్యాలను చేరుకున్నది.

-సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ

20



అమీర్‌పేట-ఎల్బీనగర మెట్రో రైలును ప్రారంభిస్తున్న గవర్నర్ నరసింహన్ (ఫైల్‌ఫొటో)



# మెట్రో మెరుపులు

## 2018లోనే ముఖ్య ఆవిష్కరణలు.. 70 ప్రఖ్యాత అవార్డులు సొంతం

**ప్రపంచంలోనే అతిపెద్ద పీపీపీ మోడల్ ప్రాజెక్టుగా నిర్మించబడుతున్న హైదరాబాద్ మెట్రోరైలు అనేక ప్రత్యేకతలతో అంత ర్జాతీయంగా ఆకర్షించబడుతున్నది. అసాధ్యమనుకున్న ఈ ప్రాజెక్టు విజయవంతం కావడంతో విమర్శకుల నోట మాట రాకుండా పోయింది. 70 ప్రఖ్యాత అవార్డులను సొంతం చేసుకున్న మెట్రోరైలు అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నది. అందులో భాగంగా 2018లో మెట్రో సాధించిన మైలురాళ్లు ఎన్నో ఉన్నాయి. ఈ ఏడాది మెట్రోరైలు ప్రాజెక్టు భారీ లక్ష్యాలను చేరుకున్నది.**

*- సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ*



అర్బన్ మొబిలిటీ ఇండియా కాన్ఫరెన్స్‌లో బెస్ట్ మాస్ ట్రాన్సిస్ట్ ప్రాజెక్టుగా ఎంపికైన అవార్డు ఆఫ్ ఎక్సలెన్స్‌ను అందుకుంటున్న హైదరాబాద్ మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి (ఫైల్‌ఫొటో)

**జనవరి** ఈ ఏడాది ప్రారంభం నుంచే మెట్రోరైలు నిర్మాణానికి సంబంధించి అనేక కొత్త నిర్ణయాలు జరిగాయి. మెట్రోరైలు రెండోదశ ప్రాజెక్టు నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. డీఎంఆర్‌సీకి మెట్రో రెండో దశ డీపీఆర్ బాధ్యతలు అప్పగించింది. మెట్రోరైలు ప్రాజెక్టును 25 దేశాల ప్రతినిధులు సందర్శించారు. వీరందరికీ హెచ్‌ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి మెట్రోరైలు నిర్మాణం ప్రాజెక్టు గొప్పతనంపై లెక్చర్ ఇచ్చారు. 'హై ఇంపాక్ట్ లీడర్‌షిప్ స్కిల్స్' అంశంపై ప్రాజెక్టుపై ప్రసంగించారు.

**ఫిబ్రవరి** ట్రాఫిక్ సవాళ్లను అధిగమించి లక్డీకపూల్ ఆర్ ఓబీని పూర్తి చేశారు.

**మార్చి** యాప్ బేస్డ్ స్మార్ట్‌పార్కింగ్ సౌకర్యాలపై హైదరాబాద్ మెట్రోరైలు నుంచి ప్రభుత్వానికి ప్రతిపాదనలు. మెట్రో పరిసరాల్లో కమర్షియల్ స్పేస్, అర్బన్ రెజ్యూవనేషన్‌పై అభివృద్ధి.

**ఏప్రిల్** పీపీపీ మోడల్‌లో చేపట్టనున్న స్మార్ట్ పార్కింగ్ సౌకర్యాల అభివృద్ధి పనులతోపాటు అర్బన్ రెజ్యూవనేషన్ పనులు, మెట్రో పరిసరాల్లో కమర్షియల్ స్పేస్ డెవలప్‌మెంట్‌కు అనుమతిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. మెట్రో కారిడార్లలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి భూగర్భ నీటి మట్టాన్ని పెంచేలా చర్యలు చేపట్టారు. వర్షపునీరు రోడ్లపై నిల్వ లేకుండా చేపట్టిన చర్యలు సఫలీకృతమయ్యారు.

**మే** మెట్రోరైలు రెండోదశ ప్రాజెక్టుపై డీఎంఆర్‌సీ మంగూసింగ్‌తో కలిసి ఎన్వీఎస్ రెడ్డి వివిధ ట్రాఫిక్ కారిడార్లను పరిశీలించారు. టెక్నికల్ ఫీజుబిలిటీని పరిశీలించారు. హైదరాబాద్‌లో ఇంటర్నేషనల్ మెట్రోరైలు కాన్ఫరెన్స్ నిర్వహించారు.

**జూన్** స్టార్టప్ కంపెనీలను ప్రోత్సహించడానికి టయోట మొబిలిటీ ఫౌండేషన్, వరల్డ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌తో కలిపి స్టేషన్ యాక్సెస్ అండ్ మొబిలిటీ ప్రోగ్రాం(స్టాంప్) చాలెంజ్ ప్రోగ్రాంను మెట్రోరైలు సంస్థ ప్రారంభించింది. దీని ద్వారా ఎలక్ట్రికల్ వెహికల్, ఫీడర్ సర్వీసెస్‌తో కలుపుకుని ఫస్ట్ అండ్ లాస్ట్ మైల్‌కనెక్టివిటీ ఏర్పాట్లకు చర్యలు చేపట్టారు. అప్పటి పట్టణాభివృద్ధిశాఖ మంత్రి కేటీఆర్ సూచనల మేరకు జూబ్లీహిల్స్ స్టేషన్ నుంచి హైటెక్‌సిటీ స్టేషన్ వరకు గల 5 కిలో మీటర్ల మార్గంలో డిజైనర్ సైడ్‌వాక్స్‌ను హైదరాబాద్ మెట్రో రైలు అధికారులు అభివృద్ధి చేశారు.

**జూలై** మెట్రో రైలు ఫస్ట్ అండ్ లాస్ట్‌మైల్ కనెక్టివిటీలో భాగంగా ఫీడర్ సర్వీస్‌ను ప్రారంభించారు. మెట్రో స్టేషన్స్‌లో మెట్రోబైకులు, డ్రైవ్‌జీ, వోగో, జూంకార్, పెడెల్, స్మార్ట్ బైక్స్ వంటి వాటిని ప్రారంభించారు.

- మెట్రోప్రాజెక్టులోని 24స్టేషన్లలో స్మార్ట్‌పార్కింగ్ ఏర్పాటు చేసే టెండరును బృతి సొల్యూషన్స్ దక్కించుకున్నది. సతీమణితో కలిసి గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ బేగంపేట నుంచి మియాపూర్ వరకు మెట్రోలో ప్రయాణించి, అంతర్జాతీయ స్థాయిలో ఉన్న సౌకర్యాలను ఏర్పాటు చేయడం పట్ల అభినందనలు తెలిపారు.
- అమీర్‌పేట ఇంటర్‌ఛేంజ్ స్టేషన్‌లో ఈ-బైక్స్, యుటిలిటీ స్టోర్స్‌ను మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ప్రారంభించారు. స్టాంపు చాలెంజ్‌కు విపరీతమైన స్పందన రావడంతో మూడు స్టార్టప్ కంపెనీలు ఎంపికయ్యాయి.

**ఆగస్టు** బోయగూడ ఆర్వోబీ పూర్తయింది. అప్పటి మంత్రి కేటీఆర్ సూచనల మేరకు అసెంబ్లీ నుంచి ఎంజీబీఎస్ స్టేషన్ వరకు 5 కిలోమీటర్ల మార్గాన్ని హెరిటేజ్ లుక్ వచ్చేలా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.

**సెప్టెంబర్** ఇండియన్ కాంక్రీట్ ఇనిస్టిట్యూట్‌చే అవుట్ స్టాండింగ్ కాంక్రీట్ స్ట్రక్షర్ ఫర్ ఇన్‌ఫ్రాస్ట్రక్షర్ 2018 అవార్డుకు మెట్రోరైలు ప్రాజెక్టు ఎంపిక. నాంపల్లిలో ఆటోమేటెడ్ మల్టీలెవెల్ కార్ పార్కింగ్ కాంప్లెక్స్‌కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్‌కే.జోషితో శంకుస్థాపన. ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఎంజీబీఎస్ ఇంటర్‌ఛేంజ్ స్టేషన్ పూర్తి. అమీర్‌పేట నుంచి ఎల్బీనగర్ వరకు 16 కిలోమీటర్ల మార్గాన్ని గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ చేతుల మీదుగా ప్రారంభం. 46కిలోమీటర్ల మార్గంలో అందుబాటులోకి వచ్చిన ప్రయాణం. ఢిల్లీ మెట్రోరైలు తర్వాత తక్కువ కాలంలో దేశంలోనే ఇంత పెద్ద పొడవైన మెట్రోరైలు మార్గం సిద్ధమైన రెండో ప్రాజెక్టుగా మెట్రోరైలుకు గుర్తింపు. ప్రపంచ వ్యాప్తంగా 19మాస ట్రాన్సిస్ట్ సిస్టమ్స్‌తో పోటీపడి ప్యాసింజర్ సంతృప్తిలో మొదటి వరుసలో నిలబడింది.

**అక్టోబర్** ఎల్బీనగర్-మియాపూర్ స్టేషన్లు అత్యంత ప్రయాణికులు రాకపోకలు సాగించే స్టేషన్లుగా గుర్తింపు పొందాయి.

**నవంబర్** హైదరాబాద్ మెట్రోరైలు ప్రాజెక్టుకు ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ ప్లాటినం అవార్డు. కేంద్ర మంత్రి హర్‌దీప్ సింగ్ చేతుల మీదుగా అందుకున్న అధికారులు. నాగపూర్‌లో జరిగిన అర్బన్ మొబిలిటీ ఇండియా కాన్ఫరెన్స్‌లో బెస్ట్ మాస్ ట్రాన్సిస్ట్ ప్రాజెక్టుగా ఎంపికై అవార్డు ఆఫ్ ఎక్సలెన్స్‌ను హైదరాబాద్ మెట్రోరైలు ప్రాజెక్టు దక్కించుకున్నది.

**డిసెంబర్** అమీర్‌పేట నుంచి హైటెక్‌సిటీ వరకు 10 కిలోమీటర్ల మార్గంలో మెట్రో ట్రయల్ రన్స్‌ను ప్రారంభించిన ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

- బ్యాంకాక్‌లో ఇంటర్నేషనల్ లీడర్‌షిప్ ఇన్నోవేషన్ ఎక్సలెన్స్ అవార్డును అందుకున్న ఎల్‌అండ్‌టీ ఎండీ కేవీబీరెడ్డి.
- పంజాగుట్ట, ప్యారడైజ్ మెట్రోస్టేషన్లలో ప్రజల కోసం స్కైవాక్‌ల ప్రారంభం
- కామన్ మొబిలిటీ కార్డు మార్గదర్శకాలు ఖరారు.